Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 17 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 17 February 2025 PAGES : 8 PRICE : 5/-



# అన్నదాతకు సున్నం

## ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం ఇస్తామని కూటమి హామీ



- ఆ మేరకు 53.58 లక్షల మంది రైతులకు రూ.10,717 కోట్లు జమ చేయాలి
- అధికారంలోకి వచ్చాక పీఎం కిసాన్‌తో కలిపి ఇస్తామని వెల్లడి
- ఆ లెక్కనైనా ఈపాటికి రూ.7,502 కోట్లు ఇవ్వాలి
- కేంద్రం రెండు విడతల పీఎం కిసాన్ సాయం విడుదల
- మూడో విడత సాయానికీ కేంద్రం సిద్ధం
- ఇప్పటికీ పైసా విదల్చని రాష్ట్ర ప్రభుత్వం
- మార్గదర్శకాలు కూడా రూపొందించని చంద్రబాబు సర్కారు

3

## ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర..



- బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఫిక్స్
- ఢిల్లీ కొత్త సీఎం ఖరారు నేడే!
- రేసులో ముందున్న యువనేత
- ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోన్న హైకమాండ్

## భారత్‌కు అమెరికా భారీ షాక్!

- భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ శాఖ ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహణలో ఉంది
- ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు.



## రండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి

### మా సీఎం చంద్రబాబు నూతన పాలసీని తీసుకొచ్చారు
### దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత




**న్యూఢిల్లీ**

ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ - మిగతా3లో




## కూలిన బతుకులు!

- 42 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని
- ఆఫ్రికా దేశం మాలిలో దుర్ఘటన
- ఒక్కసారిగా విరిగిపడిన కొండచరియలు
- తప్పించుకునేలోపే మృత్యువాత పడిన కార్మికులు

# ప్రతి ఎన్నిక పరీక్షవంటిదే

- ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కూటమి నేతలకు ఏం చెప్పారంటే..
- కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలి
- 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలి
- కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలి



**అమరావతి:**

ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఎన్నిక పరీక్షవంటిదేనని, కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని, ఆ దిశగా ఇప్పుడూ ముందుకెళ్లాలని కోరారు. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీల అభ్యర్థులూ కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలి. - మిగతా3లో

# స్మార్ట్ సిటీగా నెల్లూరు.. మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు



నెల్లూరు: నెల్లూరు నగరాన్ని క్లీన్ సిటీగా మారుస్తామని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు నగర అభివృద్ధిపై మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ(ఆది వారం) నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించారు. నెల్లూరు నగరంలోని 5వ డివిజన్ ఎస్వీఆర్ పార్కు, 14వ డివిజన్ మాగుంట సుబ్బరామిరెడ్డి ఉద్యానవనంలో జిమ్ ఎక్విప్మెంట్‌ను నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు.

**పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం..**

ప్రజల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తూ నెల్లూరు పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేశామని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని పార్కుల్లో మౌలిక వసతులు కల్పించి అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. జాకీర్ హుస్సేన్ నగర్ ఎస్వీఆర్ పార్క్‌లో రూ.40 లక్షలతో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు నేడు శ్రీకారం చుట్టామని మంత్రి నారాయణ చెప్పారు. నెల రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి కావాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. అన్ని మున్సిపల్ పాఠశాలల్లో కూడా జిమ్ ఎక్విప్‌మెంట్, క్రీడా పరికరాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి నారాయణ అన్నారు. సంతపేట గుంటబడికి విశాలమైన ఆట స్థలం ఉందని క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

**క్రీడలకు ప్రోత్సాహం..**

గత ఐదేళ్లలో పార్కుల్లో ఆట వస్తువులు మూలానపడ్డాయని, వాటిని పునరుద్ధరిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. 30 రోజుల్లోగా జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించామని అన్నారు. కొన్ని ఆట స్థలాల్లో బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. నెల్లూరు నగరంలో 3000 వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నెల్లూరు పార్కుల్లో జిమ్ పరికరాల ఏర్పాటుతో ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ చెప్పారు. నెల్లూరు నగరంలోని అన్ని పార్కుల్లో ఉచిత ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుప రిచేందుకు, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుందని మంత్రి నారాయణ చెప్పారు. పిల్లలు, యువత, వృద్ధులతో సహా అన్ని వయస్సుల ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు.

## జగన్‌కు మరో బిగ్ షాక్..

# వైసీపీ కీలక నేత అరెస్ట్

**విశాఖపట్నం:** జగన్ హయాంలో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. అడ్డగోలు దోపిడీలు, కబ్జాలకు పాల్పడ్డారు. ఎదురు వచ్చిన వారితో దారుణంగా ప్రవర్తించారు. పోలీసు స్టేషన్లకు వెళ్లాలంటేనే భయపడేవారు. కేసు పెడితే ఎంతగానో హింసించే వారు. ఐదేళ్లలో ఇలాంటి ఘటనలు ఎన్నో రాష్ట్రంలో నమోదయ్యాయి. తప్పును ప్రశ్నించిన బాధితులను ఇన్నాళ్లూ అధికారం అడ్డుపెట్టుకొని వైసీపీ నేతలు భయభ్రాంతులకు గురిచేశారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగించింది. ఏ ఒక్కరికీ రక్షణ లేకుండా పోయింది. వైసీపీ హయాంలో రోజూ ఏదో ఒక చోట మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరిగిన ఘటనలు ఉన్నాయి. ముక్కు పచ్చలారని చిన్నారులను సైతం కామాంధులు వదల్లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో బాధితులు బయటకు వస్తున్నారు.

**న్యాయం కోసం బాధితుల ఎదురుచూపులు..**

బాధితులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తమను బాధపెట్టిన వారికి చట్టం ముందుకు తీసుకు వచ్చి శిక్ష పడేలా చేయాలని కోరుకుంటున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో ఓ బాధితురాలి సమస్య వింటే ప్రతి ఒక్కరికీ కన్నీళ్లు వస్తాయి. వైసీపీ ప్రభుత్వంలో తనకు జరిగిన అన్యాయాన్ని విశాఖపట్నం పోలీసులకు వివరించింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కీచకుడికి బుద్ధి చెప్పారు. వైసీపీకి చెందిన కిచకుడు పెబ్బులి రవికుమార్‌ను విజయవాడలో పోలీసులు అరెస్ట్ చేశారు. 2023లో వరుసకు కూతురైన యువతిని రవికుమార్ గర్భవతి చేశాడు. రవికుమార్‌పై పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. వైసీపీకి చెందిన నాయకుడు కావడంతో ఇప్పటివరకు రవికుమార్ దర్జాగా తిరిగాడు. ఏపీ బీసీ సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గత వైసీపీ ప్రభుత్వం నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రవికుమార్ విశాఖపట్నం నుంచి పరారయ్యాడు. విజయవాడలో ఉన్నాడని తెలుసుకుని విశాఖపట్నం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# అన్నదాతకు సున్నం..



**అమరావతి:** 2014లో అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా రైతులు సహా అన్ని వర్గాల ప్రజలను నిలువునా వంచించిన చంద్రబాబు.. ఇప్పుడూ అదే పనిలో ఉన్నారు. అప్పట్లో రైతు రుణాలు మాఫీ చేస్తామంటూ ఓట్లేయించుకొని, నిలువునా ముంచగా.. ఇప్పుడు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి, రైతులను మరోసారి నిలువునా వంచించారు. ఈ పథకం కింద ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తామన్న హామీని చంద్రబాబు అటకెక్కించేశారు.

అధికారంలోకి రాగానే పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల్లో కూటమి నేతలు చెప్పారు. అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మాట మార్చేశారు. పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సాయంతో కలిపి పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. పీఎం కిసాన్ కింద ఇప్పటికే కేంద్రం రెండు విడతలు సాయం అందజేసింది. చంద్రబాబు సర్కారు పైసా ఇవ్వలేదు. మూడో విడత పీఎం కిసాన్‌తో కలిపి ఇస్తామని సంక్రాంతి పండుగ వేళ సీఎం చంద్రబాబు ప్రకటించారు. కేంద్రం మూడో విడత పీఎం కిసాన్ సాయానికి ఏర్పాట్లు చేస్తోంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతకు సాయమందించే దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదు. మిగిలిన పథకాల మాదిరిగానే ఈ పథకాన్ని కూడా ఈ ఏడాది పూర్తిగా ఎగ్గొడితే మేలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తాజా పరిణామాలు చెబుతున్నాయి.

**ఎగ్గొట్టడమే మేలన్న భావనలో ప్రభుత్వం**

వాస్తవంగా చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని అర్హత పొందిన 53.58 లక్షల మంది రైతులకు రూ.20 వేల చొప్పున రూ.10,717 కోట్లు జమ చేయాలి. అధికారంలోకి వచ్చాక పీఎం కిసాన్ సాయంతో కలిపి ఇస్తామని చెప్పారు. ఆ లెక్కన చూసినా ఈపాటికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.7,502 కోట్లు జమ చేయాలి. ఓ వైపు గద్దెనెక్కిన నాలుగో రోజే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ తొలి విడత సాయం జమ చేసింది.

రెండు విడతల్లో 41.84 లక్షల మందికి రూ.1,661.50 కోట్లు అందజేసింది. మూడో విడతలో మరో రూ.840 కోట్లు జమ చేయబోతోంది. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ఒక్క పైసా జమ చేయలేదు. 2024%-%25 బడ్జెట్‌లో ఈ పథకానికి కేవలం రూ.1000 కోట్లు విదిల్చిన చంద్రబాబు ప్రభుత్వం.. పథకం అమలుపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. కనీసం మార్గదర్శకాలు రూపొందించలేదు.

పీఎం కిసాన్ సాయం రూ.2 వేలతో పాటు ఈ ఏడాది అన్నదాత సుఖీభవ కింద రూ.2 వేలు ఇస్తే సరిపోతుందని తొలుత భావించారు. అలా ఇస్తే విమర్శలు వెల్లువెత్తుతాయన్న భావనతో తల్లికి వందనం, మత్స్యకార భరోసా మాదిరిగా అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా ఈ ఏడాది పూర్తిగా ఎగ్గొట్టడమే మేలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్టుగా చెబుతున్నారు. 2025%-%26 సీజన్ నుంచే పీఎం కిసాన్‌తో కలిపి 3 విడతల్లో అమలు చేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్టుగా చెబుతున్నారు.

**చెప్పిన దానికంటే ఎక్కువగా ఇచ్చిన జగన్**

ప్రజలకు మేలు చేయడంలో వైఎస్ జగన్‌కి ఉన్న చిత్తశుద్ధి చంద్రబాబు ప్రభుత్వానికి లేదని రైతులు అంటున్నారు. వైఎస్ జగన్ ఇచ్చిన మాటకంటే మిన్నగా తొలి ఏడాది నుంచే వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా 3 విడతల్లో రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయం అందించిన విషయాన్ని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. ఐదేళ్లలో 53.58 లక్షల మందికి రూ.34,288.17 కోట్లు జమ చేసి వైఎస్ జగన్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. టీడీపీ కూటమి ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అటకెక్కించేస్తుండడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## రండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఎన్నిక పరీక్షవంటిదే

-మొదటిపేజీ తరువాయి




ఓటర్లను చైతన్యపరచాలి. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పునిచ్చారు. అలాంటి గెలుపు కోసం కృషి చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా 10 రోజులు మాత్రమే సమయం ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దాని కంటే మెరుగ్గా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాం. పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే డబ్బులు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూటమి నేతలపై ఉందని" చెప్పారు.

## ప్రయాగ్ రాజ్‌కు మంత్రి నారా లోకేశ్.. షెడ్యూల్ ఇదే..

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉత్తర్ ప్రదేశ్ లో పర్యటించనున్నారు. రేపు (సోమవారం) మహాకుంభమేళాకు మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రయాగ్ రాజ్‌కు మంత్రి లోకేశ్ చేరుకుంటారు. అనంతరం రోడ్డుమార్గాన పవిత్ర సంగమం వద్ద వెళ్లనున్నారు. అక్కడ కుంభమేళాలో పాల్గొన్ని మంత్రి లోకేశ్ పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయం నుంచి వారణాసికి బయలుదేరుతారు. వారణాసి చేరుకున్న తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం తిరిగి రాత్రి 8 గంటలకు వారణాసి నుంచి విజయవాడకు విమానంలో బయలుదేరుతారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత రోడ్డుమార్గాన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజబాబు మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



**తాడేపల్లి:** ద్వారకాతిరుమల మండలంలోని సీహెచ్ పోతేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజమోహన్‌రావు(రాజబాబు) మృతిపై ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు, సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. రాజబాబు మరణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజబాబుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రాజబాబు శనివారం రాత్రి మృతి చెందారు. ఇటీవల బాత్‌రూమ్‌లో కాలుజారి పడిపోవడంతో ఆయన ఎడమ కాలికి తీవ్ర గాయమైంది. కొద్దిరోజుల పాటు లక్ష్మీపురంలోని విర్డ్ ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన, శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చేరారు. అక్కడ వైద్యులు వారం రోజుల క్రితం ఆయన కాలికి శస్త్రచికిత్స చేశారు. ఈ నెల 12న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవ్వాల్సి ఉండగా, అదే రోజు ఉదయం 11.30 గంటల సమయంలో ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. అప్పటి నుంచి వైద్యులు ఆయనకు వెంటిలేటర్ సాయంతో వైద్యం చేస్తూ వచ్చారు. పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. రాజబాబు మృతి చెందడంతో మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నల్లమలలో చిరుతపులి మృతి

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 16)

యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో చిరుతపులి చనిపోయినట్లుగా విశ్వసనీయ సమాచారం. గంజివారిపల్లి పరిసర గ్రామాలకు చెందిన కొందరు అటవీ పందుల కోసం ఉచ్చులు బిగించగా కొలుకుల, గంజివారిపల్లి గ్రామాల మధ్యలో దట్టమైన నల్లమ అటవీ ప్రాంతంలో ఈ చిరుతపులి వచ్చి ఆ ఉచ్చులో పడినట్లుగా తెలిసింది. అయితే ఆ చిరుత బయటకు రాలేక కేకలు వేస్తూ ఉంటే ఆ కేకలు చుట్టుపక్కల గ్రామాల వారు విన్నట్లుగా ప్రచారం సాగుతోంది. అటవీశాఖ అధికారులు ఆ చిరుతపులిని రక్షించటానికి ప్రయత్నాలు చేసినప్పటికీ ఆ ప్రయత్నాలు ఫలించలేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. మృతి చెందిన చిరుతపులి నాలుగు సంవత్సరాల వయసు ఉంటుందని ప్రచారం. ఈ విషయమై అటవీశాఖ అధికారులను వివరణ కోరగా తామేమీ ప్రస్తుతం చెప్పలేమన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పోస్టుమార్టం నిర్వహించి జరిగిన తీరును వివరిస్తామని చెప్పారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు, అధికారులకు ధన్యవాదాలు

కందుకూరు మున్సిపాలిటీ
రూ.50 కోట్ల రూపాయలు నిధులు
నియోజకవర్గంలో ఉన్న గర్భ కంద్రిక భూముల పరిష్కారానికి
కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు
జీవో విడుదలపై హర్షం
మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 16)

స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 15 శనివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు పర్యటన విజయవంతం చేసిన కందుకూరు నియోజకవర్గం ప్రజలకు , అధికారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర ప్రజలపై గత ప్రభుత్వం చెత్త పన్ను వేయగా కూటమి ప్రభుత్వం వచ్చాక పన్ను రద్దుచేసి చెత్త నుండి సంపద సృష్టించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. కందుకూరు పట్టణంలో గత ప్రభుత్వంలో డంపింగ్ యార్డ్ నందు 26,000 టన్నుల చెత్తను వదిలి వెళ్లారని, అతి తక్కువ కాలంలో చెత్తను ఆ ప్రాంతంలో తీసివేసి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ ప్రజలు చెత్తను తడి, పొడి చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ శానిటరీ వర్కర్లకు (తరువాయి 4లో...)

# విజయవంతంగా బాలోత్సవ వేడుకలు

## జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న 5000 మంది విద్యార్థులు

అట్టహాసంగా బాలోత్సవాలు ప్రారంభం
ఆకట్టుకున్న సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు
అలరించిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

బాలోత్సవాలు బాలల భవితకు బంగారు బాటవేస్తాయని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం పీవీఆర్ గ్రౌండ్స్ లో ప్రకాశం బాలోత్సవం ద్వితీయ పిల్లల పండుగ ఆనందోత్సాహాల నడుమ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లాల నలుమూలల నుంచి వేలాదిగా (సుమారు 5000 మంది) విద్యార్థులు తరలివచ్చారు. ఒంగోలు ఎమ్మెల్యే దామాచర్ల జనార్ధన రావు, జిల్లా విద్యాధికారి అత్తోట కిరణ్ కుమార్, నగర మేయర్ గంగాడ సుజాత, భ్రమర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ అధినేత డాక్టర్ సతీష్ ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. బాలోత్సవం వేడుకలు సందర్భంగా జరిగిన సభలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం అవసరం అని ఆ విజ్ఞానాన్ని వెలికితీసేందుకు కృషి చేస్తున్న బాలోత్సవ కమిటీ నిర్వాహకులను ఆయన అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యనే అందించాలని, వారిపై తల్లిదండ్రులు ఒత్తిడి తేకూడదని సూచించారు. విద్యా - విజ్ఞానం సముపార్జించడం వెయ్యి కోట్లతో సమానమన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారిలో ప్రతిభా పాటవాలు వెలికి తీసేందుకు కృషి చేయాలన్నారు. బాలోత్సవాలు విద్యార్థులలో పోటీతత్వం అలవరచటంతో పాటుగా విజ్ఞానం పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని కితాబిచ్చారు . ఇటువంటి వైజ్ఞానదాయకమైన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆయన సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకాశం బాలోత్సవం ప్రకాశం జిల్లా ప్రగతికే కాదు, దేశ అభ్యున్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖకు వన్నెతెచ్చే, విద్యాశాఖను ముందుకు తీసుకెళ్లేందుకు వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.'చంద్రునిఎకరం నేలపై వేయి చుక్కలు నాటినట్లుగా' వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులతో బాలోత్సవం నిర్వహించడం పండుగ వాతావరణ నింపిందని పేర్కొన్నారు. 'లక్ష పనులు ఉన్నా లక్ష్యాన్ని మరువకూడదన్న' లక్ష్యసాధనలో ఎన్ని అవాంతరాలు ఉన్నప్పటికీ, ప్రతికూల పరిస్థితుల్లోనూ నేడు బాలోత్సవం నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రభుత్వం నిర్వహించవలసిన బృహత్తర కార్యక్రమాలను బాలోత్సవం వేదిక నిర్వహించటం ప్రశంసనీయమన్నారు. వైజ్ఞానిక విద్యను అందించటం యజ్ఞం వంటిదని అటువంటి యజ్ఞంలో పాలు పంచుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



భవిష్యత్తులో నిర్వహించనున్న బాలోత్సవాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ప్రజ్ఞా పాటవాలను వెలికి తీసేందుకు బాలోత్సవం కమిటీ చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు. భ్రమరా టౌన్షిప్ అధినేత డాక్టర్ సతీష్ మాట్లాడుతూ బాలోత్సవం తలపెట్టిన యజ్ఞం దేశ ప్రగతికి, సమాజ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.వ్యాస రచన, వక్తృత్వం, పద్యం ,కథ చెప్పటం లతో పాటు 8వేదికలపై ప్రదర్శించిన లఘునాటికలు,జానపద నృత్యాలు, ఏకపాత్రలు, కోలాటం, సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రాలేఖనం, మట్టితో బొమ్మలు,పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ ప్రారంభ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డి సి ఈ బి సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు, బాలోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు ఏవి రమణారెడ్డి, అమరావతి బాలోత్సవం కార్యదర్శి యు.వి.రామరాజు, యూ.టి.యఫ్. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, ఎంఈఓలు కిషోర్ బాబు, బాలాజీ, బాలోత్సవ కమిటీ నిర్వాహకులు కె.సుబ్రహ్మణ్యం, డి.వీరాంజనేయులు, ఎస్ రవి, జి ఉమామహేశ్వరి, అబ్దుల్ హై, సిహెచ్ జయప్రకాశ్‌రావు, దామా శ్రీనివాసరావు, సి.హెచ్.వినోద్, కె.యఫ్.బాబు, వి.బాలకోటయ్య, డి.యల్.ప్రసాద్,యస్.కె.ఖాజా హుస్సేన్, ఆర్.యన్.సురేష్, యు.భాస్కర్, బి.తిరుపతయ్య, మండ్ల శ్రీనివాసులు, యన్.చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు టి.నారాయణరావు,జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.జవహర్, వి.మాలకొండారెడ్డి సహా వివిధ ప్రజాసంఘాల నాయకులు, తల్లిదండ్రులు ఈ ఉత్సవాలను సందర్శించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 5000 మంది విద్యార్థులు పాల్గొన్న (తరువాయి 4లో...)

# విద్యార్థుల మనసు, మాట, క్రియ అన్నీ వారి లక్ష్యమే అవ్వాలి



తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుంది
మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
బాలోత్సవాల నిర్వహణ అభినందనీయం
ముగింపు ఉత్సవంలో
జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు విజ్ఞాన వేడుకలు దోహదపడతాయని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. పిల్లలలో భయాన్ని పోగొట్టేందుకు, ధైర్యాన్ని నింపేందుకు బాలోత్సవం నిర్వాహకులను అయన ప్రశంసించారు. బాలోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు డి వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన ప్రకాశం బాలోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యం సాధించే దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు తాము ఏమైనా సాధించగలరనే దృఢసంకల్పంతో ఉండాలని, తమను తాము ఎప్పుడూ తక్కువగా అంచనా వేసుకోరాదన్నారు. విద్యార్థులు చదువుకునే రోజుల్లో కాలక్షేపంతో గడిపతే తీవ్రంగా నష్టపోతారని, సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, చెడు అలవాట్లకు, సావాసాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదవటమనేది ఇష్టంగా చేసినప్పుడే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. విద్యార్థులు నిత్య పరివర్తనం చెందుతూ ఎప్పుడు ఏదో ఒక కొత్త విషయాన్నీ నేర్చుకునేతత్వాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థుల మనసు, మాట ,క్రియ అన్నీ వారి లక్ష్యమే కావాలని, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా మారి సమాజానికి ఉన్నత సేవ చెయ్యాలని విద్యార్థులకు హితవు పలికారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని, కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందని, తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందన్నారు. హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, డ్రగ్స్, గంజాయి, తదితర మాదకద్రవ్యాలకు బానిసలై కొంత మంది యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, మాదకద్రవ్యాలకు అలవాటు పడిన ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని, ఫ్యామిలీకి దూరం అవుతూ, కెరియర్ నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ ని వారి దరి చేరనియ్యరాదని, ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని తెలిపారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని, తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తుపెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటూ జిల్లాకు మంచిపేరు తీసుకురావాలన్నారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అమ్మకం, రవాణా, (తరువాయి 4లో...)

# జడ్ ఫిట్‌నెస్ జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రారంభ కార్యక్రమంలో
ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)

పొదిలి పట్టణం లోని దర్శి రోడ్డులో గల శ్రీ మంజునాథ ఎసి కళ్యాణ మండపం పక్కన నూతనంగా స్త్రీ, పురుషుల కోసం ఏర్పాటు చేసిన జడ్ ఫిట్‌నెస్ జిమ్‌ను ఆదివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు తొలుత నిర్వాహకులు పూల బొకేలు అందజేసి, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వ్యాయామం చేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. దాని ద్వారా మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండవచ్చన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ళ వరకు జిమ్ చేయడం మంచిదన్నారు. ఈ జిమ్ సెంటర్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా కూడా పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొదిలి పట్టణంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన జిమ్ నిర్వహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం జిమ్ నిర్వాహకుల కోరిక మేరకు రెండు పరికరాల పై జిమ్ చేసి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ జడ్పీటిసి (తరువాయి 4లో...)









# విద్యార్థుల మనసు, మాట, క్రియ అన్నీ వారి లక్ష్యమే అవ్వాలి
















వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా పోలీస్ డయల్ 100/112 తెలియజేయాలని, అట్టివారు వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. వ్యాసరచన వక్తృత్వ, చిత్రలేఖనం, కోలాటం ఏకపాత్రాభినయం మట్టితో బొమ్మలు, నృత్య ప్రదర్శనలు తదితర అకాడమిక్, కల్చరల్ 57 అంశాలపై పోటీలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఎస్పీ మెమెంటోలు, సర్టిఫికెట్స్ అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. బహుమతుల ప్రధానోత్సవ కమిటీ కన్వీనర్ యు భాస్కర్ నేతృత్వంలో సాగిన ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ సూర్య శ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ, యన్.టి.ఆర్. కళా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, బాలోత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు లక్ష్మీనారాయణ, కె సుబ్రహ్మణ్యం, టి వరప్రసాద్ (బ్యాంక్ ఆఫ్ బరోడా), వై శ్రీనివాసులు (కెనరా బ్యాంక్) అవినాష్ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), రమేష్ బాబు (వీసా కన్సల్టెంట్) మురళీకృష్ణ (శుభంగా పబ్లికేషన్స్), జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఏవి పుల్లారావు, డాక్టర్ అనుశ్రీ, బాలోత్సవ కమిటీ కోశాధికారి ఎస్ రవి, కమిటీ సభ్యులు అబ్దుల్ హై, పి రాజ సులోచన, జి ఉమామహేశ్వరి, దామా శ్రీనివాసరావు, వి బాలకోటయ్య, సిహెచ్ వినోద్, కెయఫ్ బాబు, యన్ చిన్నస్వామి, డి చంద్రశేఖర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, టు టౌన్ శ్రీనివాసరావు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసిన ప్రజలకు, అధికారులకు ధన్యవాదాలు

అందజేయాలని ప్రజలను కోరారు. కందుకూరు పురపాలక సంఘంలో మౌలిక వసతులు కల్పనకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కందుకూరు విచ్చేసిన ముఖ్యమంత్రి 50 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారని తెలిపారు అదేవిధంగా నియోజకవర్గంలో ఎన్నో దశాబ్దాల నుంచి సమస్యగా ఉన్న గర్భకంద్రిక భూముల పరిష్కారానికి జీవో విడుదల చేసి శాశ్వత పరిష్కారం చూపిన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజల తరఫున తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర పార్టీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విజయవంతంగా బాలోత్సవ వేడుకలు



ఈ కార్యక్రమానికి 300 మంది ఉపాధ్యాయులు, వంద మంది ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, వంద మంది ఎన్సిసి కార్యకర్తలు, పలువురు మహిళా కార్యకర్తలు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. 13 కమిటీలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాయి.






# జడ్ ఫిట్‌నెస్ జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

కాటూరి వెంకట నారాయణబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి షేక్ ఆర్ షబ్బీర్, సామి రాజా, ముని శ్రీనివాసులు, తానికొండ వెంకట్రావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.







# పేదల ఆరోగ్య విషయంలో రాజీ పడని కూటమి ప్రభుత్వం

### 20 మంది లబ్ధిదారులకు రూ.19,01,127

### సీఎంఆర్ సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 16)

రాష్ట్రంలో పేదల ఆరోగ్య విషయంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంత మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 20 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.19,01,127 ల చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గత వైసిపి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రైవేటు ఆసుపత్రిలో లక్షల రూపాయల్లో ఖర్చు పెట్టి వైద్యం చేపించుకున్నప్పటికీ ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా ఒక్క రూపాయి కూడా చెల్లించని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని విమర్శించారు.. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు సరైన వసతులు కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది పేదల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం ,గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నాయకులు చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీను, చెరుకూరి సూర్యనారాయణ, గుమ్మడి బ్రహ్మయ్య, అమరనేని రాములు, కొల్లి అవినాష్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







# ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వితరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

ఈ నెల 26, 27,28 తేదీల్లో త్రిపురాంతకంలో శివరాత్రి సందర్భంగా త్రిపురాంతకేశ్వరుని, త్రిపురాంత కేసరి బాలత్రిపుర సుందరి ఆలయంలో జరగనున్న అన్నదాన కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘ కార్యవర్గం, త్రిపురాంతకం కమ్మ సంఘం ప్రతినిధులకు ఒక లక్ష 11 వేల రూపాయలు విలువ గల 20 కింటాలు బియ్యంను అందించడం జరిగింది. ఈ రోజు కమ్మ సంఘం కార్యాలయంలో జరిగిన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మండవ మురళీకృష్ణ, అలా హనుమంతరావు మాట్లాడుతూ విద్యా వైద్యంతో పాటు సాంస్కృతి కార్యక్రమములు క్రీడలకు కూడా సహాయం చేయాలని ఉద్దేశంతో కరవాదిలో జరిగే క్రీడా కార్యక్రమానికి కూడా సంఘం సహకరిస్తుందని, అలాగే భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు దాతలు తమ సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు చిట్టిపోతు వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు భాస్కరరావు, ఉపాధ్యక్షులు బాపయ్య చౌదరి, కన్వీనర్ కాట్రగడ్డ రఘు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కంచర్ల నారాయణ, అధికార ప్రతినిధి కోటపాటి కాశీ రావు, యువజన విభాగం అధ్యక్షులు బోడపాటి వెంకట్, మరియు దుగ్గినేని వెంకట్రావు, మోటుపల్లి వెంకటేశ్వర్లు, అంగలకుర్తి వీరబ్రహ్మాం , పాడిబండ్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి చీరలు అమ్మకం ద్వారా పెరిగిన ఆదాయం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)

చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన చీరలను తేది 16-2-2025 ఆదివారం రోజు ఉదయం 10 గంటల నుంచి ఎం గోపి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారిచే బహిరంగంగా వేలం పాట నిర్వహించగా ఆలయానికి విచ్చేసిన అనేకమంది భక్తులు చీరలను బహిరంగ వేలం పాటలో అమ్మవారి చీరలు పొంది ఉన్నారు. దేవస్థానమునకు చెందిన 425 చీరలు వేలంలో పెట్టగా వాటి మీద రూ.1,00,325అమ్మకం ద్వారా ఆదాయము లభించింది. ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థానం సిబ్బంది , ఆలయ పూజారులు పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)

బాపట్లలోని టిడిపి ఆఫీస్ పక్కన ఉన్న టౌన్ హాల్ నందు వేగేశన ఫౌండేషన్ - బాపట్ల, శంకర కంటి ఆసుపత్రి - పెదకాకాని,బాపట్ల జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ మారియా ఫారుకీ, డాక్టర్ అనూషా, పేరా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉలవపాడు టౌన్ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్‌కు ఉత్తమ డాక్టరేట్ అవార్డు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 16)

మండల కేంద్రమైన ఉలవపాడు టౌన్ బాప్టిస్ట్ చర్చ్ నందు ఆదివారం పాస్టర్ రెవరెండ్ డాక్టర్, దువ్వూరి స్వామిదాసుకు గౌరవ" డాక్టరేట్" అవార్డ్ వచ్చిన సందర్భంగా వారిని చర్చిలోని సంఘ పెద్దలు, సంఘ సభ్యులు ఘనంగా పూలమాలలు వేసి ఆత్మీయంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, స్త్రీలు పాల్గొన్నారు.

# ప్రశ్నించని వ్యక్తులు అవసరమా.... కాదో ప్రజలే నిర్ణయించాలి

## చీఫ్ విప్ జీవీ

### కూటమి నాయకుల ఆత్మీయ సమావేశంలో జీవీ, ఆలపాటి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 16)

రాష్ట్రంలో అయిదేళ్ల వైకాపా అరాచకాలు, అన్యాయంపై కనీసం గొంతు వినిపించని, ప్రశ్నించని వ్యక్తులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవసరమా అనేది ప్రజలే నిర్ణయించాల్సిన తరుణం వచ్చిందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.. యువత, ఉపాధ్యా యులు, ఉద్యోగులపై లెక్కలేనన్నీ దుర్మార్గాలు జరిగినా మాట్లాడని వ్యక్తులు ఇప్పుడు ఏం మొ హం పెట్టుకుని పోటీకి నిలబడ్డారని ప్రశ్నించారాయన. వినుకొండ పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాల్ లో కూటమి నాయకులు, కార్యకర్తలతో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు , కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఎమ్మెల్సీగా పోరాటాలు చేశానని పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు చెప్పడం ఆశ్చర్యం గా ఉందన్నారు. టీచర్లు బ్రాందీ షాపుల వద్ద కాపలా పెట్టినప్పుడు, మరుగుదొడ్ల ఫోటోలు తీయిం చినప్పుడు, ఉద్యోగులపై దొంగకేసులు పెట్టినప్పుడు, విద్యార్థులకు జగన్ వేలకోట్ల ఎగ్గొట్టినప్పు డు లక్ష్మణరావు ఎక్కడ ఉన్నారు? ఆయన గొంతు ఏమైందని నిలదీశారు. అలాంటి వ్యక్తులను పక్కన పెట్టి... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేష్‌ను నేరుగా కలిసి పనులు చేయించగల సమర్థుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాల్సి బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. వినుకొండను అభివృద్ధి చేసి చూపిస్తామని, రామలింగేశ్వరస్వామి ఆలయం మొదలు మంచినీటి పథకం వరకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని పునరుద్ఘా టించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 7 నెలల్లో రూ. 6 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, 4లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని యువత గమనించాలని కోరారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులతో ఇకపై ఎలాంటి సమాచా ర లోపం లేకుండా సమన్వయంతో పనిచేస్తామన్నారు. జగన్ తరహాలో వారిని మద్యం షాపుల వద్ద కాపలా పెట్టేవాళ్లం కాదని.. వారి సామాజిక గౌరవం పెంచుతామన్నారు. జగన్ అయిదేళ్ల పాలనలో ఎప్పుడైనా సకాలంలో జీతాలు వచ్చాయా అన్న ఆలపాటి కూటమి ప్రభుత్వం వచ్చిం ది మొదలు 1వ తేదీనే వేతనాలు అందిస్తున్న విషయం గుర్తు చేశారు. కొందరు లేనిపోని అసత్యాలు ప్రచారం చేయాలని చూస్తున్నారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమస్యలు విని పరిష్కరిస్తున్న కూటమి ప్రభుత్వానికి మరోసారి అంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# కాపు సంఘ సభ్యత్వ నమోదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

ప్రకాశం జిల్లా కాపు సంఘం కార్యాలయం,రామ్ నగర్,రంగా సెంటర్, ఒంగోలులో ఈ ఆదివారం ప్రకాశం జిల్లా కాపు సంఘం,అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామ,మండల, నియోజకవర్గాలలో సభ్యత్వ నమోదు, శాశ్వత సభ్యత్వ నమోదు చేయుట, గ్రామ,మండల, నియోజకవర్గ, డివిజన్,పట్టణ నూతన కమిటీలు ఏర్పాటు చేసి, అనంతరం జిల్లా నూతన కమిటీ ఏర్పాటుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కాపు సంఘం సభ్యులు, కాపు సంఘం నాయకులు సభ్యత్వం,శాశ్వత సభ్యత్వం,గ్రామ, మండలం, నియోజకవర్గం, డివిజన్,పట్టణ నూతన కమిటీల గురించి చర్చించి, వీలైనంత త్వరగా సభ్యత్వాలు పూర్తి చేసుకుని కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి నిర్ణయించి అమోదం తెలిపారు.

అనంతరం మండలాల వారీగా,డివిజన్ల వారీగా సభ్యత్వ బుక్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో తంజావూరి శ్రీనివాసమూర్తి, నరహరి సాంబయ్య, చింతలపల్లి నారాయణ,చిల్లర హనుమంతరావు,అవిశినేని వెంగన్న, అయినాబత్తిన గోపికృష్ణ, దరిమడుగు నాగరాజు,మేకల నరసింహరావు, మిరియాల వెంకటేశ్వర్లు,చెన్నంశెట్టి శివ,లింగిశెట్టి సుబ్బారావు,శింగంశెట్టి శ్రీనివాసరావు, నున్నా బాల సుబ్రమణ్యం, నున్నా జానకిరాం, వీరిశెట్టి రామారావు, పసుపులేటి శ్రీనివాసరావు, పసుపులేటి మహీంద్రా బాబు, చెరువు వినయ్, అడుసుమల్లి సుధా,రావెళ్ళ రాఘవ,దమ్మలపాటి గోపాల కృష్ణ,సాంబ వెంకటేశ్వర్లు, శంకరశెట్టి కుమార్, కుప్పాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు ధన్యవాదాలు

వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)

బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు, శ్రీకాకుళం జిల్లా మాజీ సైనిక ఫెడరేషన్ అధ్యక్షులు కటకం పూర్ణ చంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల మాజీ సైనిక సంక్షేమ సంఘాల నాయకులు సమావేశంలో వన్ స్టేట్ వన్ అసోసియేషన్ రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ కె గోవిందరావు, రాష్ట్ర స్థాయి క్రియాశీలక నాయకులు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు, రాజమండ్రికి చెందిన సీనియర్ మాజీ సైనికులు ప్రముఖ న్యాయవాది డాక్టర్ సూరెడ్డి శివకుమార్‌లు పాల్గొని తమ సందేశాన్ని అందించారు. సమావేశంలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా మాజీ సైనికులతో పాటు, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల మాజీ సైనిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు అందరూ మాజీ సైనికులకు మంచి చేసే విధంగా ముందుకు సాగుతున్న వన్ స్టేట్ వన్ అసోసియేషన్ కు ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పూర్ణ చంద్రరావు , చైర్మన్ గ్రూప్ కెప్టెన్ ఈశ్వర రావులు జిల్లా వ్యాప్తంగా మాజీ సైనికులు చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు మాజీ సైనికులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. వన్ స్టేట్ వన్ అసోసియేషన్ తరఫున ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొన్న కె గోవిందరావు, తాంద్ర సాంబశివరావు, శివకుమార్ లు వన్ స్టేట్ వన్ అసోసియేషన్ యొక్క ముఖ్యమైన ఉద్దేశం, ప్రతి మాజీ సైనికుడికి, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అండగా ఉండటానికే కాకుండా ప్రతి సంక్షేమాన్ని మాజీ సైనికునికి చేరే విధంగా అలుపెరగని పోరాటం చేయటం కోసమేనని వివరించగా సభ్యులు అందరూ కరతాళ ధ్వనులతో తమ మద్దతును తెలియ జేయటం విశేషం. వన్ స్టేట్ వన్ అసోసియేషన్ ద్వారా పటిష్ఠమైన రాష్ట్ర కమిటీ ఏర్పాటు కు మద్దతు తెలియ జేసిన ఉత్తరాంధ్ర జిల్లాల మాజీ సైనిక సంఘాల ప్రతినిధులకు ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు, అడహక్ కమిటి కో ఆర్డినేటర్ కె.గోవిందరావు, సూరెడ్డి శివకుమార్‌లు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర నాయకులతో పాటు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అతిథులకు శ్రీకాకుళం ఫెడరేషన్ తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి విందుభోజనాలతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో విజయనగరం నుంచి పెద్దింటి గుణాకర్, భీమిలి నుంచి గురయ్య రెడ్డి, గుడివాడ నుంచి రవి శేఖర్, చిప్పాడ నుంచి సూరిబాబు, పాలకొండ నుంచి వసంత రావు, అనకాపల్లి నుంచి అగ్గాల హనుమంతరావు, గాజువాక నుంచి కనకరాజు, విశాఖపట్నం నుంచి నర్సింగరావు, టెక్కలి నుంచి పాపారావు, పలాస నుంచి ఈళ్ల మన్మధరావు, ఆమదాలవలస నుంచి తాంద్ర జనార్ధన రావు, పొన్నాడ నుంచి ఎల్. వెంకటరావు, ఫరీద్ పేట నుంచి అప్పన్న, కనిమెట్ట నుంచి అన్నెపు చంద్రరావు, సతీవాడ నుంచి టి. పాపారావు, తండెంవలస నుంచి రాజేంద్ర ప్రసాద్, మద్దిలపాలెం నుంచి వెంకటరమణ, ఆనందపురం నుంచి రమేష్‌రెడ్డి, ఉత్తరాంధ్ర చిల్లా వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రెడ్ బుక్ పరిపాలన రాజ్యాంగం నడవడం లేదు

- కూటమి ప్రభుత్వం బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు
- కార్యకర్తలకు అండగా ఉంటా - మ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 16)

రాష్ట్రంలో వైసిపి కార్యకర్తలపై , నాయకులపై రెడ్డు బుక్కు పరిపాలన కొనసాగిస్తున్నారని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కచ్చే సాధింపు చర్యలు కూటమి ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. ఆదివారం పెద్దారవీడు మండలంలోని సిద్ది నాయుడు పల్లె గ్రామంలో రిమాండ్‌కు వెళ్లి వచ్చిన బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. సిసి రోడ్డు వివాదంలో రిమాండ్ కు వెళ్లి పొందుగుల వెంకట్ రెడ్డి పొందుగుల వెంకటేశ్వర రెడ్డి లక్ష్మీదేవి లక్ష్మీదేవి సుబ్బారెడ్డిని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి బెదిరింపులకు అరాచకాలకు బెదిరే ప్రసక్తే లేదన్నారు. పోలీసులు కూడా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ప్రజా సంక్షేమ కోసం పోలీసులు పని చేయాలన్నారు. అక్రమ కేసులు బనాయించి కూటమి నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని ఇష్టాం రీతిలో వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇటీవల యొక్క కాలంలో పుల్లలచెరువు మండలంలోని సిద్దన్నపాలెం గ్రామానికి చెందిన గడ్డం సుబ్బయ్య అనే వ్యక్తిని అక్రమ కేసులు పెట్టి ఒకటికి పది సార్లు పోలీస్ స్టేషన్లో చుట్టూ తిప్పుకొని వారి పైన కేసులు నమోదు చేసి వారిని గుండెల పైన తన్ని కేసులు నమోదు చేసిన దుస్థితి. కూటమి నాయకులు గుర్తుపెట్టుకోవాల్సిన విషయము కొన్ని రోజులు వెలుగు కొన్ని రోజులు చీకటిగా ఉంటుందని మర్చిపోయారని. గుర్తు చేశారు. రాను రాను ఈ కూటమి ప్రభుత్వం వల్ల ఎంతమంది బలిగావాలో తెలియని పరిస్థితిగా మారిందన్నారు. కేవలం వారి స్వార్థపు రాజకీయాల కోసమే పేద ప్రజల ప్రాణాల బలి తీసుకుంటున్నారన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాల న్నారు. నియోజకవర్గంలో నిత్యం వైసిపి కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండి కోటమీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు పోరాటం చేస్తామన్నారు. ఈయన వెంట కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచులు తోకల ఆవులయ్య వెన్న శివకృష్ణారెడ్డి అంగిరేకు ఆదినారాయణ యాదవ్ గుడ్డెపోగు రమేష్, రామాంజనేయరెడ్డి, మండల యూత్ కన్వీనర్ దినేష్, నాయకులు అల్లు వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల సాలయ్య, కాసు వెంకటరెడ్డి, మాజీ డీలర్ భాస్కర్ ఉన్నారు.

# సుగాలీలు, ఎస్టీల అభ్యున్నతికి ఎల్లవేళలా అండగా ఉంటాం

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు - సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జీవీ, ఆలపాటి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 16)

సుగాలీలు, ఎస్టీలందరికీ కూటమి ప్రభుత్వం తరపున వ్యక్తిగతంగా ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు. దేశంలోనే సుగాలీలకు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చిన మహనుభావుడు సంత్‌సేవాలాల్ మహారాజ్ పేరున స్థానికంగా నిర్మించబోతున్న ఆలయానికి ఆర్థికంగా, అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఆలయంతో పాటు కల్యాణమండపం కూడా నిర్మించుకోవాలని, అందుకోసం ప్రభుత్వం నుంచి రూ. 25 లక్ష లు, వ్యక్తిగతంగా రూ. 5లక్షలు అందిస్తామన్నారు. పల్నాడు ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోన్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోటా నుంచి కూడా నిధులు తెచ్చుకునే ప్రయత్నం చేద్దామన్నారు. వినుకొండ పట్టణం వెల్లటూరు రోడ్డులో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, కృష్ణా- గుంటూరు కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ , మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర, బోధనలను స్మరించుకున్నారు. సంత్‌సేవాలాల్ పేరున గుడి కట్టాలన్న నిర్ణయం చాలా మంచి విషయమన్నా రు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలవబోతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ద్వారా ఇలాంటి కార్యక్ర మాలకు మంచి నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని గమనించాలని కోరారు. వినుకొండ నియోజకవర్గంలో వినుకొండ టౌన్ మండలం తర్వాత బొల్లాపల్లి మండలంలోనే అత్యధిక పట్టభ ద్రుల ఓట్లు ఉన్నాయని, వారంతా ఆలపాటిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.





# ఆదాల ఆశీస్సులు అందుకున్న నూతన వధువు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 16)



నెల్లూరు నగరంలోని నెల్లూరు 31వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐరెడ్డి వెంకటసుబ్బారెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో భాగంగా ఆదివారం విజయలక్ష్మి నగర్ ఓవల్-14 స్కూల్ సమీపంలో జరిగిన ఐరెడ్డి వెంకట సుబ్బారెడ్డి కుమార్తె గంధపు నలుగు కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు నూతన వధువు జాహ్నవిని అక్షంతలు వేసి ఆయన ఆశీర్వదించారు. గంధపు నలుగు కార్యక్రమానికి నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, అక్కి చంద్రారెడ్డి, ఐరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, చెన్నారెడ్డి జనార్దన్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సీహెచ్ హరిబాబు యాదవ్, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కొండేటి నరసింహరావు, ముత్తంగి రామయ్య, మొయిండ్ధిన్, బెల్లంకొండ వెంకయ్య, నాని, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే విగ్రహావిష్కరణ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 16)

బండారు ఈశ్వరమ్మ పొదుపు గ్రూప్ వారి సౌజన్యంతో మహాత్మా జ్యోతిరావు పూలే , సావిత్రి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి ఆధ్వర్యంలో వైవీ ఎం సి హై స్కూల్ నందు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి విగ్రహావిష్కరణ కర్తగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాల శాఖ మంత్రి పొంగూరు నారాయణ, అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్ హాజరై విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం వారి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎలగాల నూకానమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విట్టపు లలితారాం యాదవ్ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ యాదవ్ , మహిళా ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట జ్యోతి ,మహిళా ఉప అధ్యక్షరాలు సోమా రాధ,నగర అధ్యక్షురాలు పెయ్యల అపర్ణ , నెల్లూరు జిల్లా యువజన అధ్యక్షులు పెయ్యల పవన్ కుమార్ యాదవ్ ,నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె రిషి యాదవ్ ,జిల్లా బిసి నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ఇసళ్ళ ప్రకాష్ యాదవ్ పిట్టి కృష్ణమూర్తి వేల్పుల రామ్మోహన్ రాష్ట్ర , జిల్లా బీసీ నాయకులు, నాయకురాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కె రాజుపాలెం, సంఘం హైవే గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపివేత

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 16)



నేటి ఉదయం 8.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు 11కేవ్ ఎక్స్ప్రెస్ ఫీడర్ కింద ఇండోసాల్ కంపెనీ వాళ్ళు ఎల్‌సీ తీసుకుంటున్నారు. కావున ఆ ఫీడర్ కింద ఉండే కె. రాజుపాలెం , సంగం (హైవే ) గ్రామాలకు కరెంటు సరఫరా నిలుపుదల చేయబడుతుందన్నారు. ఈ విషయాన్నీ ఆ గ్రామాల ప్రజలు గమనించి కరెంటు డిపార్ట్మెంట్ వారితో సహకరించాలని ఉలవపాడు మండలం ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇంజనీర్ పి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# విప్లవ పార్టీల ఐక్యత చారిత్రక అవసరం

## భూమి కేంద్రంగా ప్రజా పోరాటాలను ఐక్యంగా నిర్వహిద్దాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

ఈ నెల 23న విజయవాడ నగరంలో విప్లవ పార్టీలు ఐక్యత సభను జయప్రదం చేయాలని ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగిన గోడపత్రిక ఆవిష్కరణ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి,కోసం నగ్జల్బరి లో ప్రారంభమైన పోరాటం విప్లవ పంథాను స్వీకరించి, పార్లమెంటు పంథానీ తిరస్కరించి, విప్లవమే లక్ష్యంగా పీడిత ప్రజలను సమీకరించే లక్ష్యంతో పార్టీలు బయలుదేరారని ఈ 50 సంవత్సరాల కాలం అనేక విజయాలు సాధించినప్పటికి అనేక చీలికలు కూడా ఏర్పడ్డాయన్నారు. ఫలితంగా విప్లవోద్యమానికి తీవ్ర నష్టం కూడా ఏర్పడింది. ఈ క్రమంలో 2013లో న్యూ డెమోక్రసీ పార్టీలో లో ఏర్పడిన చీలికలను సమీక్షించుకొని, ఈ చీలకల వల్ల ఎక్కువ నష్టాలు ఉన్నాయని భావించి, చీలికలను నివారించడానికి రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఈనెల 23వ తేదీన విజయవాడ కేంద్రంగా ఐక్యంగా కాబోతున్నాయి. మిగతా విప్లవ శక్తులు కూడా ఆలోచించి, భారతదేశంలో పెరుగుతున్న ఫాసిజం, రాజ్యాంగాన్ని గౌరవించకుండా, పీడిత ప్రజల హక్కులను హరిస్తూ, ఒకే దేశం- ఒకే చట్టం పేరుతో దేశంలో ఉన్న వివిధ రకాల మతాలు, కులాలు, ఆచారాలు, సాంప్రదాయాలను గౌరవించకుండా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా భారతదేశంలో ఉన్న విప్లవ, దళిత, వామపక్ష శక్తులు సంఘటితంగా పోరాడాలి. అలాగే దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వామపక్ష పార్టీ లు ఐక్య పోరాటాలు కొనసాగించాలని చిట్టిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కే. నాంచార్లు, ఐఫ్‌టీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ మోహన్, పిడి యస్యూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఎస్ భారతి, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు సీహెచ్ శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 16)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకుడు డి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత వివిధ రకాల నీతి కథల పుస్తకాలు, జాతీయ నాయకులు పుస్తకములు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులలో మంచి భావనలు నాలెడ్జ్ తిరుగుతుందని విద్యార్థులను తల్లిదండ్రులు గ్రంథాలయాన్ని పంపించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ పాలకుడు డి.కోటేశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా ఉలవపాడు గ్రంథాలయానికి అనుసంధాన మైనటువంటి చాకిచెర్ల గ్రంథాలయంలో లైబ్రరీ యన్ రాణమ్మ ఆధ్వర్యంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదవటం మాకిష్టం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు ఆదివారం చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాల కథలు చదివించటం, పిల్లలతో వారికి నచ్చిన బొమ్మలు వేయటం జరిగింది. ఈ సందర్భంగా ఉప గ్రంథపాలకురాలు మాట్లాడుతూ పిల్లలు చిన్న వయస్సులోనే కళ్ళ జోడుతో కనిపిస్తున్నారు. టీవీ, సెల్ ఫోన్ లకు దగ్గరగుట వల్ల అనేక అనర్థాలకు గురవుతున్నారని, ఖాళీ సమయాల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలని, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది యస్ అనిల్ బాబు, పి ఇమ్మానుయేలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించండి

### కామిశెట్టి సాయిబాబు





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)

బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు ఆదేశాలతో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి అభ్యర్థి బలపరిచిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి పట్టభద్రులందరం తమ మద్దతు తెలియచేసి తమ అమూల్యమేన ఓటును ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎదురుగా ఉన్న ఒకటో నెంబర్ పైన ఓటు వేసి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని జనసేన పార్టీ పట్టణ యువనాయకులు కామిశెట్టి సాయిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సమయం వచ్చినప్పుడు చేస్తానని చెప్పటంలో సీఎం ఆంతర్యం ఏమిటి?

### కందుకూరును ప్రకాశంలో కలుపుతానని ఆనాడు ఎందుకు ప్రకటించాలి?

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 16)

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం రోజున కందుకూరు పర్యటనకు రావటం వలన కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో వెంటనే కలిపే ఏర్పాటు చేస్తానని ప్రకటిస్తారని ప్రజలందరూ ఆశించారు. తీరా ప్రకటన చేయకుండా సమయం వచ్చినప్పుడు చేస్తానని చెప్పటంలో ఆంతర్యం ఏమిటని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన 100 రోజులలో కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలుపుతానని ఆనాడు ఎందుకు ప్రకటించాలని ప్రశ్నించారు. అలాగే ముఖ్యమంత్రి భారత్ పెట్రోలియం సంస్థ వారికి భూములు ఇవ్వండి ప్రజలకు మేలు జరుగుతుందని ప్రకటించటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని శ్రీనివాసులు తెలిపారు. లక్ష కోట్లతో భారత్ పెట్రోలియం వారు ఫ్యాక్టరీలు నిర్మిస్తే ప్రజల బ్రతుకులు ఎలా బాగుపడతాయని ప్రశ్నించారు ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి ఐదు వేల నుండి 6, ఎకరాల వరకు భూములు అవసరమా అని ప్రశ్నించారు సముద్ర తీరాన నూటికి ఎనభై మంది నిరక్షరాసులే అలాంటి వారికి ఉద్యోగ అవకాశాలు ఎలా కనిపిస్తారని ముఖ్యమంత్రి ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కందుకూర్ నియోజకవర్గ పర్యటన ఆంతర్యం భారత్ పెట్రోలియం వారికి ప్రజల భూములు ఇచ్చి సహకరించాలని డైరెక్టుగా చెప్పకుండా ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని పెద్ద పరిశ్రమ ఏర్పడబోతుందని చెప్పటానికి కందుకూరు వచ్చారని ప్రశ్నించారు. చాప కింద నీరు లాగా మా భూములు సర్వే చేయడం ఏమిటని శ్రీనివాసులు అన్నారు. త్వరలో రామాయపట్నం, చాకిచెర్ల, కరేడు ప్రజలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసి వినతి పత్రం సమర్పిస్తామని శ్రీనివాసులు తెలిపారు.

# రసాభాసగా సాగిన సర్వసభ్య సమావేశం

### ప్రోటోకాల్ పాటించని అధికారులు

### పంచాయతీరాజ్ శాఖ పై మండిపడ్డ సర్పంచులు, ఎంపీటీసీలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 16)

గ్రామపంచాయతీలో జరిగే పనులకు ఎటువంటి సర్పంచుల తీర్మానాలు లేకుండా అధికారులు పనులు చేయిస్తున్నారని సర్పంచులు ధ్వజమెత్తారు. పెద్దారవీడు మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపీపీ బెజవాడ గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు గ్రామాలలో జరిగే పనులకు సంబంధించిన సర్పంచుల ద్వారా తీర్మానాలు తీసుకొని పనులు నిర్వహించాలన్నారు. ఎటువంటి తీర్మానాలు తీసుకోకుండా పనులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల స్థాయి అధికారులు కూడా గ్రామాలలో ఉన్న సర్పంచులను కలిసి వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమాన్ని తెలియపరచాలన్నారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశానికి వచ్చిన సర్పంచ్లు ఎంపీటీసీలు అధికారులు కూటమి నాయకులు కలిసి ప్రభుత్వం ఇస్తున్న నిధులను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. అధికారులు కూడా ప్రోటోకాల్ పాటించకుండా స్థానిక శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ను సమావేశానికి పిలవకుండా సమావేశం నిర్వహించడం సరికాదన్నారు. ఎంపీపీ నిధులను పక్కదావ పట్టించి కూటమి ప్రభుత్వం నాయకులు జమ చేయాలని చూస్తున్నారు. వైసీపీ సర్పంచులు ఎంపీటీసీలు ధ్వజమెత్తారు. పంచాయతీల నుంచి నిధులు నీల టాంకర్లకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ పంచాయతీల అభివృద్ధికి నిధులు సరిపోవడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామాలలో నీటి ఎద్దడి నెలకొన్నదని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టి పట్టినట్టు వివరిస్తున్నారని. సర్పంచులు అన్నారు. గ్రామాలలో సిసి రోడ్ల వ్యవహారం కూడా నాణ్యత లేకుండా సిసి రోడ్ల నిర్మించి ఎక్కడికి అక్కడ రోడ్లు నెర్రెలు బారనయని సర్పంచులు పంచాయతీరాజ్ అధికారి పై మండిపడ్డారు. ఎంపీడీవో జాన్ సుందరం మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా ప్రతి అధికారి పనిచేయాలని అధికారులు సర్వసభ్య సమావేశానికి రాకపోతే వారి పైన చర్యలు తీసుకొని వారికి వెంటనే సోకాసు నోటీసులు ఇవ్వటం కూడా జరుగుతుందని సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.






# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 16)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని స్వగృహం వద్ద నియోజకవర్గంలో 17 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వారిలో కనిగిరి రాధాకు 37,107, తుమ్మేటి కాశీరాం కు 52,100, పొదిలి రాజశేఖర్ కు 36,000, పానుగంటి సీతారామకృష్ణారావు కు 2,00,583, నారు శ్రీనివాసరెడ్డి కు 1,64,258, బత్తుల అలివేలమ్మకు . 49,258, దేవతి శేషగిరిరావు కు 1,46,075, వెలుగోలు వెంకటేశ్వర్లు కు 42,500, టంగుటూరి వెంకటసుబ్బయ్య కు (డెత్) కేఆఫ్ టంగుటూరి లక్ష్మీ శకుంతల కు 1,25,000, ఆశాది శైలజ కేఆఫ్ ఆశాది శాంతమ్మ కు 43,800, యెరువ కోదండరామిరెడ్డి కు 1,08,426, మంచా విజయ్ రాజు కు 80,000, వెన్న పోలిరెడ్డి కు 81,101, తేలుకుట్ల భాగ్యలక్ష్మి కి 82,822, రెడ్డం తిరుపతయ్య కి 70,000, ఆర్.నారాయణ కి 81,662, కుంచాల కార్తీక్ కి 4,05,805. మొత్తంగా 18,06,497 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెక్కులు పొందినవారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలిపారు.





# వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 16)

మాజీ రాష్ట్రపతి యం వెంకయ్య నాయుడు మనుమడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఆదివారం వెంకటాచలం స్వర్ణ భారతి ట్రస్ట్ ఆవరణంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలలో మాజీ ఎంపీ ఆదాల పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి యం వెంకయ్య నాయుడుకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైస్సార్సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సీహెచ్ హరిబాబు యాదవ్, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కొండేటి నరసింహరావు, అల్లాబక్షు, ముత్తంగి రామయ్య, మొయింద్దిన్, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)



పొదిలి, కొనకనమిట్ల సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి అదుపుతప్పి బోల్తా పడ్డాడు. ఒంగోలు వెళుతున్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ద్విచక్రవాహనం పై నుంచి కింద పడిన వ్యక్తిని చూసి మానవత్వం చాటుకున్నాడు. స్పృహ కోల్పోయిన వ్యక్తికి మంచినీళ్లు అందించి 108 వాహనానికి సమాచారం అందించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీంతో ఆ ప్రదేశాల్లో ఉన్న ప్రజలు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు అభినందనలు తెలిపారు.





# ట్రాక్టర్, ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల











**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదివారం పొదిలి పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు కార్యాక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో నగర పంచాయతీల్లోని వార్డులో చెత్త సేకరణ కోసం నూతనంగా మంజూరైన ట్రాక్టర్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆ ట్రాక్టర్ ఎక్కి పలు వీధుల్లో ఆయన స్వయంగా తోలి నాయకులు, ప్రజలను ఉత్తేజపరిచారు. అనంతరం కాటూరివారి పాలెం గ్రామంలోని 33/11కెవి సబ్ స్టేషన్‌లో 5 ఎంవిఏ నూతన ట్రాన్స్ఫార్మర్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో కాటూరివారిపాలెం, బుచ్చన్నపాలెం, కొత్తపాలెం, అన్నవరం, పొదిలి పట్టణంలోని రైతులకు, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకం కలగకుండా విద్యుత్తు సరఫరాను స్థిరీకరించుటకు గాను ఈ ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలోనే మండలంలోని ఏలూరులో నూతన సబ్ స్టేషన్ నిర్మించడం జరుగుతుందన్నారు. తద్వారా విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, విద్యుత్‌శాఖ దర్శి ఈఈ పి శ్రీనివాసరావు, ఏడిఈ హరిబాబు, ఏఈ మోహన్‌రెడ్డి, మున్సిపాల్టీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మాజీ జడ్పీటిసి కాటూరి వెంకట నారాయణబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి షేక్ ఆర్ షబ్బీర్, సామి రాజా, ముని శ్రీనివాసులు, విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, విద్యుత్ శాఖ అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## హోమియోపతి మంచి వైద్యం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)**

అల్లోపతి కంటే హోమియో పతి మంచి వైద్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. లాయర్ పేట సాయిబాబా మందిరం రోడ్డులో నూతనంగా నెలకొల్పిన కృష్ణాస్ హోమియోకేర్ ఆసుపత్రిని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం అల్లోపతి కంటే హోమియో పతి మంచి ప్రాచుర్యంలో ఉందని ఇంగ్లీష్ మేసిన్ జీవితాంతం వాడాలని హోమియోపతి అయితే జబ్బు నయం అయ్యాక ఇక ఆయుర్వేద మళ్ళీ మల్లి మల్లి వాడనక్కర్లేదని అన్నారు. కఠిన జబ్బులకు ఆయుర్వేదంలో మంచి చికిత్స లభిస్తుందని, అటువంటి ఆయుర్వేద ఆసుపత్రిని ఒంగోలులో నెల కలపడం అభినందనీయమని పేర్కొన్నారు. డాక్టర్ వడ్డీ హరి వంశీకృష్ణ, డాక్టర్ లక్ష్మీ చైతన్యలు ఇద్దరు మంచి సదుద్దేశంతో ఏర్పాటు చేసిన హాస్పిటల్ దినదిన అభివృద్ధి చెందాలని, పేదలకు కూడా వైద్య సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరు సూర్యనారాయణ, కార్పొరేటర్ శాండిల్య, తాతా ప్రసాద్ డాక్టర్ ఉత్పలయార్లగడ్డ, ల్యాబ్ టెక్నీషియన్ బొంత సురేంద్రబాబు, బండారు మదన్, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.





## ముప్పవరపు వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 16)**

మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆవరణంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి యం వెంకయ్య నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com